# క్యూరియాసిటి — భానుమతీరామకృష్ణ



ప్రథమంగా మేము కొన్న పాతయిల్లు వదలి కొత్తగా కట్టుకున్న పెద్దయింట్లో గృహ ప్రవేశం చేశాం.

గృహప్రవేశం రోజు మా బంధువులతోబాటు మా వారి ఫ్రెండ్స్ కూడ చాలామంది వచ్చారు. అందులో ఆనందరావుగారు మావారి ముఖ్య మిత్రుడు అయన చాలా శాంతస్వభావుడూ చాలా పెద్దమనిషి. ఆనందరావుగారంటె మా అత్తగారికి చాలా అభిమానం మావారి స్నేహితుల్లో ఆయనే చాలా పెద్ద మనిషీ మంచి గుణవంతుడూ అంటూంటారామె. ఆయనభార్యకూడా చాలామంచిది ఆమెకి భక్తి జాస్తి అని మా అత్తగారుకూడ ఆనందరావుగారి భార్యని మెచ్చుకుంటూంటారు. ఏమైనా పూజలూ వ్రతాలూ చేసినప్పుడు నేను ఆమెను తప్పకుండా పిలుస్తుంటాను. ఆమెగూడా వాళ్ళింట్లో ఏ విశేషమైనా మమ్మల్ని ఎంతో ఆప్యాయంగా పిలుస్తుంది

ఆ రోజుల్లో ఆనందరావుగారు మా యిల్లంతా చూసి, చాలా బాగుంది అందంగా కట్టించారు, అని మెచ్చుకున్నారు

మీయింటి కంటేనా!" అన్నారు మావారు.

ఆనందరావుగారు చాలాగొప్ప బిజినెస్‌మేన్ చాలా డబ్బుగడించాడు. ఒకేకూతురు. ఆ కూతురు కెప్పుడూ ఎదో ఒక్కబాగా లేకుండా వుంటూంటుంది. ఆ ఒక్కకొరత తప్ప ఆనందరావుగారి కుటుంబంలో యింకే కొరతా లేదు.

మేము కొత్తగా కట్టుకున్న యింటికి వెనక వీధిలో ఎవరో సాయి పెద్దబంగళా కట్టించింది

ఆ సంగతి మాకు పనివాడివల్ల తెలిసింది.. అరటిచెట్లు కావాలని మా తోటవాడిని అడిగారట ఆ స్టారు యింటిపనివాళ్ళు. మా తోటవాడు మా అత్తగార్ని అడిగాడు రెండుచెట్లు యివ్వచ్చా అని..

మా అత్తగారికి వర్రున కోపం వచ్చేసింది. శుభమా అంటూ కొత్తగా కట్టుకున్న మా ఇంట్లో చెట్లు కొట్టి యింకో కొత్త ఇంటి గేట్లకి కట్టడానికిమ్మంటావుట్రా! బుద్ధుందా నీకు! అంటూ చివాట్లేశారు.

ఆ సాయంత్రం మా ఇంటి ముందు ఒక పెద్ద కారొచ్చి ఆగింది కార్లోంచి పెద్ద జల్తారు చీరకట్టుకున్న ముప్ఫయ్యేళ్ళ అందమైన మనిషి దిగింది. మా పనివాడు భుజాలెగరేసుకుంటూ మా దగ్గరికి పరుగెత్తుకొచ్చి ఆమేనమ్మా 'ఆ స్టారు' అని వాడంటుండగానే ఆమె నవ్వు మొఖంతో మా దగ్గరకొచ్చి నాకు బొట్టు పెట్టింది. మా యింట్లో రేపు ప్రొద్దుట 9 గంటలకు గృహ ప్రవేశం మీరంతా తప్పక రండి, అంటూ చెప్పి వెళ్ళింది ఆవిడ మాకు పరిచయంలేదు ముక్కూ మొగం తెలీని ఆవిడలా పిల్చి వెళ్తూంటే మా అత్తగారూ నేను గుడ్లప్పజెప్పి ఒకళ్ళ మొగాలు ఒకళ్ళం చూస్తూండిపోయాం.

మర్నాడు తెల్లారగట్లే మంగళ వాయిద్యాలు వినిపించాయి మా అత్తగారు "ననురానే నువ్వెళ్ళిరా" అన్నారు. కాని లోపల ఆ స్టారు యిల్లు ఏ ఫాషనో కట్టిందో చూడాలనే ఆశ లేకపోలేదు నాచేత చాలసేపు బలవంతం చేయించుకుని బయల్దేరారు. నాతోబాటు స్టారింటి గృహప్రవేశానికి,

చాలామంది అతిథులువచ్చారు చాలావరకు సినిమా జనాభాకనిపించారు. ఎవర్నోచూపి మా అత్తగారు ఆవిడ కన్నాంబగాదే! అన్నారు. నాకు నవ్వొచ్చింది. కన్నాంబపోయి చాలా కాలం అయిందిగదా అన్నాను. అవునేవ్! మర్చిపోయా అలాగేవుంది ఎవరు! ఆవిడ! అని మా అత్తగారంటూండగానే ఆస్టారొచ్చి అయ్యో యిక్కడున్నారా మీకోసమే చూస్తున్నా' రండి రండి అంటూ లోపలికి తీసుకువెళ్ళి యిల్లంతా చూపెట్టడం మొదలెట్టింది.

ఏలక్ష్మీ! అమ్మగారికి పాలూ, ఆమెగారికి ఫలహారం పట్టుకురమ్మని అయ్యరుతో చెప్పు! అంటూ మా అత్తగారు కన్నాంబ అన్న పనిమనిషికి చెప్పింది

మా అత్తగారు ఒకసారి నాభుజంపొడిచి "దీని మొగుడెక్కడా! కనిపించడేం! పిల్లజెల్లాగూడ వున్నట్లులేదే!' అన్నారు రహస్యంగా! నాకు



కాంచన



దేవిక

నవ్వొచ్చింది ఆమె క్యూరియాసిటీకి

ఒకవేళ పెళ్ళి కాలేదేమో యింకా అన్నాను

'ఆ యింకా ఏం పెళ్ళి పెటాకులూ! ముప్ఫయ్యేళ్ళు దాటయి లాగుందే! అన్నారు

ఏమో, మరి, అక్కడికి ఫలహారం చేస్తున్న మగాళ్ళల్లో వున్నాడేమో ఆమె భర్త. మనకేం తెలుసు ' అన్నాను

ఇది మా బుజ్జిగాడి గది అంటూ బొమ్మలూ చిన్న బీరువా చిన్న టేబులూ కుర్చీ వగైరా వుంటే గది చూపించింది మా అత్తగారి కనుబొమలు పైకి పోయాయి ప్రశ్నార్థకంగా నా వైపు చూసింది, నాకు ఆ మాట కాస్త షాక్ యిచ్చింది భర్తే యింకా ఎవరో తేలని పరిస్థితుల్లో యీ బుజ్జిగాడెవడని! ఉండబట్టలేక మా అత్తగారు మీ బుజ్జిగాడంటే అబ్బాయా!

అవునండీ, మొన్ననే ఏదో ఏళొచ్చింది'

ఏడీ?

హాస్టల్లో వున్నాడు" అని ఆవిడ గదులు చూపిస్తుంటే బాగున్నాయి బాగున్నాయి, అంటూ ఆవిడ వెనకాలే మేడ మెట్లెక్కాము మా అత్తగారు ఆయాసపడుతోన్నా ఆవిడ భర్త మేడ మీదనా వున్నాడేమో చూద్దామనే క్యూరియాసిటీతో!

పై గదులు చూపుతూ ఒక గదిముందు ఆగి ఇది మావారి గది అన్నది - షాక్ కొట్టినట్లు మా అత్తగారు నావైపు చూశారు అ, వారు ఎవరు? అన్నట్లు? - నాకు పెద్ద మిష్టరీగా కనిపించిందావిడ భర్త, పాప విషయం

గదులన్నీ చూపి యింకా రెండు మూడు రూములు పైమేడమీద కట్టాలనుకున్నాము - కాని మావారి కిష్టంలేదు అన్నది.

మళ్ళీ మా అత్తగారు నావైపు చూశారు అడుగుతావా! ఎవరా వారు! అన్నట్లు! - నేను ఒద్దన్నట్లు సౌంజ్ఞచేశా - ఆవిడ పాలు తీసుకోండి అంటూ మా అత్తగారికి యివ్వబోతే - ఒద్దు, ఇంటిదగ్గర తాగేవచ్చా - యిక యింటికెళ్ళి మడి గట్టుకుని వంటచేయాలి అన్నారు.

ఆవిడ ఒద్దంటే, నేనూ ఒద్దన్నా - పాపం ఆ స్టారు చిన్నబుచ్చుకొంటుందని, ఒక స్వీట్ మాత్రం తీసుకుని, ఆవిడిచ్చిన తాంబూలం తీసుకుని వచ్చేశాం.

ఇంటికొచ్చినప్పట్నుంచీ ఆవిడ బుజ్జిగాడిని గురించీ, ముఖ్యంగా ఆవిడ ఆ మావారు ఎవరో, అనే ఆలోచనకంటె కూడ మా అత్తగారికి ఎక్కువ పట్టుకుంది -

అన్నిసార్లు మా వారు, మా వారు అన్నదా మనిషి ఎవరే ఆ వారు, అక్కడెక్కడా వున్నట్టు లేదే, ' అన్నది,

"అదేనాకూ అంతుబట్టలేదు ఎవరోకాని మంచి మనిషిలావుంది " అన్నాను,

ఏం మంచో, అంటూ ఆవిడ భర్త ఎవరో, అన్న ఆలోచనతోనే మా అత్తగారు పరధ్యానంగా వంటచేసి పప్పుకో వుప్పు వెయ్యడం గూడా మర్చిపోయారు

సాయంకాలం పాలవాడు పాలు పిండిన తర్వాత పనివాడు గొడ్లని కట్టేసి వచ్చి, పాలబకెట్టు మా అత్తగారి దగ్గర యిస్తూంటే, ఆమె ఇక ఉండబట్ట లేక "అవునుగానీ ఆ స్టారు మొగుడెవర్రా అక్కడ మొన్న కనుపించలేదే ఏం చేస్తుంటాడో, అన్నారు. వాడు భుజంమీద టవల్ నోటికడ్డం పెట్టుకొని నవ్వడం చూసి, మా అత్తగారు కనుబొమలు చిట్లించి

"ఏమిట్రా వెధవా అడిగిందానికి సమాధానం చెప్పు,' అని గద్దించారు

'నాకు తెల్దమ్మగారూ అంటూ వెళ్ళిపోయాడు

మా అత్తగారి క్యూరియాసిటీ గంట గంటకీ ఎక్కువై చివరకు నన్ను చూసి, ఏమే, పక్కవీధిలో ఆ స్టారింటి కెదురుగా మన శారద యిల్లువుందిగా! దానికి తెలిసుంటుంది దీనిసంగతి ఎదురిల్లేగనుక మనఆవు దూడను వేసిందిగా జున్నుపాలు తీసికెళ్ళియిచ్చి యీ విషయం అడుగు అన్నారు ఇలాంటి విషయాలు అడగడం నా చాతగాదన్నాను సరే, నేనూ నీతోకూడా వస్తాలే అన్నారు . తెల్లార్తునే జున్నుపాలతో శారదాంబ వాకిట్లో అడుగుపెడుతూనే సంక్రాంతి ముగ్గుపెట్టడానికి అప్పుడే బయటికొస్తున్న శారదాంబ "రండి! రండి, ఏమిటి, అత్తాకోడలూ యిద్దరూ అనుకోకుండా యిలవచ్చారు! అంటూ నవ్వుతూ ఆహ్వానించింది వాకిలిగుమ్మం ఎక్కుతూంటే వెనకాల కారు వెడుతున్న శబ్దం విని తిరిగి చూశా

ఆనందరావుగారి కారు అది ఆయనే డ్రైవ్ చేసుకుంటూ పోతున్నాడు మమ్మల్ని చూశాడు

ఆనందరావుగారు ప్రొద్దుటే యిటువేపునుంచి వెళ్తున్నారు . ఎందుకో, . అన్నాను

ఆనందరావా, ఏడే, ఒకవేళ మనింటి కెళ్తున్నాడేమో! అన్నారు మా అత్తగారు శారద నవ్వుతూ కాదు కాదు వారు ప్రతిరోజూ ప్రొద్దుట యిటునుంచే వెళ్తార్లే అన్నది

ప్రతిరోజూ వెళ్తారా! వాళ్ళ యిల్లు నారారా